# భువిలో స్వర్గమే

*Mohan Vallabhajosyula*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

భువిలో స్వర్గమె, మదిలో శాంతమె మనుజుల ఆశలకే హద్దులుంటే....

కడుపు నిండ కూడుయున్న పొంగిపోతే, ఉండడాన్కి యిల్లు ఉన్న మురిసిపోతే
నీ పజివారమే నీతో నిలచిన, పెద్ద వరమదని నువు తలచుచుంటే
....భువిలో...

పొఱుగువారి సిరుల గాంచి భ్రమయకుంటే, గొప్పతనమె ముఖ్యమని బతకకుంటే
జీవనయానమె స్వేఛ్ఛాభరితమై, ఊహల సుడులకే బలిచేయక యుంటె
....భువిలో...

కదము లెపుడు పుడమిపై నుంచగల్గినా, చిత్తమందు జగమునంత నింపియున్నా
హృదయాంతరంగమే సాత్విక శక్తియై, మోహపు ఛాయల బడనీయకుంటే
....భువిలో...

వరస అనుకరణ: "పూజాఫలము" లో 'పగలే వెన్నెల'

---

Post your comments on this article